## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.28.12.2018.**

# <u>భవానీ దీక్షల విరమణ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు</u>

విజయవాడ నగరంలో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ది. 29.12.2018 నుండి ది. 02.01.2019 వరకు 5 రోజులు భవానీ దీక్షల విరమణలు జరుగనున్నాయి. దీక్షల విరమణలను పురస్కరించుకుని నగరం నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి లక్షల సంఖ్యలో భక్తులు, భవానీలు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భవానీలు, భక్తులు మరియు ప్రజలకు అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా, అసౌకర్యాలు కలుగకుండా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.డి. తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు విజయవాడ నగర పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

భవానీ దీక్షల విరమణను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు ది. 28.12.18న సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బందోబస్తు సమావేశంలో భక్తుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు శాఖాపరంగా పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన వారు మరియు నగర పోలీస్ సిబ్బంది, అధికారులు ఈ సమావేశానికి హాజరుకావడం జరిగింది. బందోబస్తు విధులకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలిపి సుమారు 2 వేల మందిని వినియోగించడంతో పాటు ముఖ్యమైన ప్రదేశాల్లో 40 సీసీ కెమేరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు బందోబస్తుకు విచ్చేసిన సిబ్బంది మరియు అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ప్రతీసారి క్రొత్త విషయాలను తెలుసుకుంటూ ముందుకు వెళితే విధి నిర్వహణ సులువుగా ఉంటుందని, వాదనలకు ఆస్కారం లేకుండా ఉంటే కార్యక్రమం సజావుగా ముందుకు సాగుతుందని పోలీస్ కమీషనర్ గారు అన్నారు. బందోబస్తు నిర్వహించే సిబ్బందిని విడిది ప్రదేశం నుండి విధులు నిర్వహించే ప్రదేశానికి తిరిగి విధులు నిర్వహించే ప్రదేశం నుండి విడిది ప్రదేశానికి చేరవేసేందుకు ప్రత్యేకించి వాహనాలను ఏర్పాటు చేసి వెసులుబాటు కల్పించడం జరిగిందని, అలాగే భోజన సధుపాయాలను కూడా కల్పించడం జరిగిందన్నారు. భవానీ దీక్షా విరమణ సందర్భంగా దాదాపు 95 శాతం మంది వరకు భవానీలే ఉంటారని, సూదుర ప్రాంతాల నుండి దీక్షపూని భక్తితో వచ్చే భవానీల పటమర్యాదగా నడుచుకుని వారి కావాలసి సహకారం అందిచాలన్నారు. ఏదైనా అనుచితంగా ప్రవర్తించి చిన్నపాటి పొరపాటు జరిగితే భక్తులు భాదకు లోనౌతారు కాబట్టి ఆలోచన, అవగాహనతో విధులు నిర్వహించి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, వారికి సహకరించాలని తెలియజేశారు. అలాగ్లే, మహిళలు, చిన్న పిల్లల పట్ల మరింత మర్యాదగా మెలగాలని పోలీస్ కమీషనర్ గారు అన్నారు.

ముఖ్యంగా భవానీల దీక్ష విరమణలో ఇంద్రకీలాద్రి చుట్టూ 24 గంటలపాటు గిరి ప్రదక్షిణ చేస్తారని, ఆ సమయంలో ట్రాఫిక్ అవాంతరాలు కలుగకుండా, భవానీలకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. క్రమశిక్షణ లేకపోతే ఫలితం ఉండదని ఉదహరిస్తూ క్రింది స్థాయి సిబ్బంది మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకమైనదని, యూనిఫాం సర్వీసుల్లో ప్రజల దృష్టి పోలీసులపై ఉంటుందనే విషయాన్ని గ్రహించి డ్యూటీ చేసే సమయంలో అనవసర విషయాలను విడిచిపెట్టి విధి నిర్వహణపై దృషిసారించాలన్నారు. 5 రోజుల పాటు కొనసాగే భవానీల దీక్షా విరమణ ప్రశాంత వాతావరణంలో విజయవంతమై పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి ఒక్కరూ శ్రమగా భావించకుండా విధి నిర్వహణలో కృషి చేసి, భక్తులు మరియు భవానీల మన్ననలకు, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఆకాంక్షించారు.

కార్యక్రమంలో లా & ఆర్డర్ డిసిపి శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, డి.సి.పి.లు, ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--